# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం | ఫిబ్రవరి 14 | 2023 | పేజీలు 08






# నిరీక్షణ...!



అధికారుల రాక కోసం జనం నిరీక్షణ

- వెహికల్ కోసం వెయిటింగ్
- బాస్ లేక ఆఫీస్ వెల వెల
- ఆయన బాటలోనే సిబ్బంది
- సర్కార్ ఉత్తర్వు బేఖాతారు
- సమయపాలన ఎక్కడ..?
- ఇదీ తహసీల్దార్ ఆఫీస్ తీరు

మిగతా 04 ▸▸

### శివరాత్రికి ఆర్టీసీఆఫర్...

03

### సచివాలయం సిబ్బందిపై కలెక్టర్ ఫైర్

- కలెక్టర్ వచ్చినప్పుడే డ్రస్ కోడ్

మిగతా 03 ▸▸

### చట్టపరంగా ప్రజా సమస్యలు పరిష్కరించండి.

జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి.


మిగతా 05 ▸▸



### విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలి.

- జిల్లా కలెక్టర్ పి. బసంత్ కుమార్

8




# నోరు మెదపకుండా... 'మే'స్తున్నారు !!

అనంతపురం లీగల్ ఫిబ్రవరి 13, మనం న్యూస్:

**అవినీతి అవినీతి అవినీతి.. అక్రమాలకు అనంత నగరపాలక కేరాఫ్ గా మారిపోతుంది. ఆపత్రిక ఈ పత్రిక అనే తేడా లేకుండా అధికార పత్రికతో పాటు పలు దినపత్రికలు, ప్రముఖ ఛానళ్లు పుంకాలు పుంకాలుగా కథనాలు వెలువరిస్తున్నాయి. అయినా మాకు కాదులే, దర్యాప్తు సంస్థల దాడులు మళ్లీ జరిగిన అనంత అన్ని చూసుకుంటారులే అన్నట్లుగా ఇక్కడి కొందరు అధికార పాలకులు నోరు మెదపకుండా మే'స్తున్నారు.**

మనం దినపత్రిక ఆధారాలతో పాటు పలు కథనాలను వెలువరించింది. అయినా ఇసుమంతైన చర్యలు లేదు కదా అదేదో సామెత చెప్పినట్లు సిగ్గు, శరము లేనమ్మా అదేదో పెళ్లికి వెళ్లి గోడ చాటు నుండి అర్ధరూపాయి వరకట్నం చదివించిందట అన్నట్లుగా తయారవుతుంది ఇక్కడ పరిస్థితి. పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలు, వరుసగా వస్తున్న అవినీతి ఆరోపణలకు సంబంధించి కాసిన్ని **వివరాలను పరిశీలిస్తే..**

07



### తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డిని

# అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయండి
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మాజీ మంత్రి రాయదుర్గం తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావే శంలో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. చదువు కున్న వాళ్లేవరూ వైసీపీకి ఓటు వేసే ప్రసక్తే ఉండదన్నారు. ఇలాంటి తరుణంలో పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి గెలవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు.

03

### మానవత్వం చాటుకున్న

శ్రీ వెంకటరమణస్వామి బోర్ బండి అసోసియేషన్..

మిగతా 02 ▸▸

### కురువల పేదింట్లో మెరిసిన ఆణిముత్యం....

మిగతా 06 ▸▸

### అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్...

మిగతా 02 ▸▸



### ప్రజల్లో జగనన్న మనకిచ్చిన గౌరవం అదే

-ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

మిగతా 04 ▸▸

# మానవత్వం చాటుకున్న

## శ్రీ వెంకటరమణస్వామి బోర్ బండి అసోసియేషన్..



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉమ్మడి జిల్లాల వడ్డెర్ల సంక్షేమ సంఘం నాయకులు

**ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రూ 3.20 లక్షల ఆర్థిక చేయూత**

**భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.. ఉమ్మడి అనంత జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం**

అనంతపురం, ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

ప్రమాదవశాత్తు మృతి చెందిన వడ్డెర అంజి కుటుంబానికి రూ 3.20 లక్షల ఆర్థిక చేయూతనందించి మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకుంది శ్రీ వెంకటరమణ స్వామి బోరు బండి అసోసియేషన్. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం బుదిలివాండ్ల పల్లి గ్రామానికి చెందిన గంగరత్న, లక్ష్మయ్య కుమారుడు అంజి వృత్తి రీత్యా ఒరిస్సా లోని క్వారిలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీ వెంకటరమణ స్వామి బోర్ బండి అసోసియేషన్ అధ్యక్షులు దళవాయి పెద్ద మారెప్ప ఆధ్వర్యంలో అనంత శ్రీ సత్యసాయి ఉమ్మడి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు దళవాయి వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న, ప్రధాన కార్యదర్శి జరిపిటీ కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించి.. ఆయన తల్లి చేతికి రూ 3.20 లక్షల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా

జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. శ్రీ వెంకట రమణ స్వామి బోరబండ అసోసియేషన్ తరపున ఉమ్మడి జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, ఉమ్మడి జిల్లా ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. వడ్డెర్లు కింద క్వారీలలో ప్రమాదవశాత్తు మరణించిన, గాయపడిన వారికి మేము అండగా ఉంటామని ప్రోత్స కల్పిస్తూ వారికి 50 వేల నుండి మూడు లక్షలపై బడి ఆర్థిక సహాయం చేసిన అనేక కుటుంబాలు ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దళవాయి వెంకటనారాయణ మాట్లాడుతూ.. అనంత శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టొచ్చు పేదరికంలో మగ్గుతున్న పేదలకు అండగా నిలవాలని, వారి కుటుంబాలకు విలువలు నింపాలనే సదుద్దేశంతో ఎవరికి ఎక్కడ ఏ చిన్నపాటి ప్రమాదం జరిగినా, మరణించిన వారికి మేము న్నామనే భరోసా కల్పిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, వృద్ధులకు, వికలాంగులు నివసిస్తున్న ఆశ్రమాలకు తమదైన శైలిలో ఆర్థిక చేయూత కల్పించి కుటుంబాలకు బాసటగా నిలిచామన్నారు. రాబోవు రోజుల్లో హిందూపురం పార్లమెంట్ పరిధిలో వడ్డెర్ల అధికంగా ఉన్న కదిరి పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలలో పర్యటించి అన్ని సామాజిక వర్గాల్లో కలుపుకొని దేవాల యాలకు, వడ్డెర్లు ఎక్కువగా నివసించే గ్రామాలకు వెళ్లి వారి స్థితిగతులు తెలుసుకొని ఆ గ్రామాల్లో పేదరికంలో మగ్గుతున్న వారికి తనవంతు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమం లో శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు మారెప్ప, బత్తల రాజా, దళవాయి కుమార్, డేరంగుల హరి, బత్తల జయ, చిన్న మారెప్ప, బూదిలి వాండ్లపల్లి రంగయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రాము, శ్రీనివాసులు, జరిపిటీ శంకర్, గుణశేఖర్, పి. లక్ష్మీనరసప్ప, వెంకటరమణప్ప, డీలర్ రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.



## మెగా సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అనుమతి కల్పించి, నిర్వహించాలి

### ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్ఎస్‌యూ, బిసి విద్యార్థి సంఘం, పిడిఎస్‌యూ, ఎఐఎస్ఎ, బిఎస్‌పి

అనంతపురం, ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఎదుట మోకాళ్ళ పై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, వైయస్సార్ విద్యార్థి భాగం నాయకులు హేమంత్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్బాస్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన్న, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర, బిఎస్‌పి నాయకులు హరి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు,ఇయర్ వైజ్ మరియు సెమిస్టర్ వైజ్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం,ఎందుకంటే ఇంకా చాలామంది విద్యార్థులు,ఒకటి,రెండు సబ్జెక్ట్స్ మిగిలిపోయాన వాళ్ళు దాదాపు 4 వేల మంది ఉన్నారు. దీంతో వారు డిగ్రీ సర్టిఫికెట్ తీసుకోలేక పోతున్నారు, కావున వారందరిని దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో వారికి మెగా సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, విసీ గారికి విజ్ఞప్తి చేస్తున్నాము. జనవరి 24వ తేదీ డిగ్రీ కళాశాలలకు పంపిన ఫీజ్ పర్టికులర్స్ లో డిగ్రీ మూడు సంవత్సరాలు మరియు ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని సర్క్యులర్ జారీ చేశారు మరి తిరిగి జనవరి 31వ తేదీ డిగ్రీ మూడు సంవత్సరాలు మరియు సప్లమెంటరీ ఎగ్జామ్స్ మూడు సంవత్సరాలులోపు పూర్తిచేయాలని సర్క్యులర్ జారీ చేశారు వారం గడువు లోని ఇలా సర్కిలర్లు ఇష్టానుసారంగా జారిచేశారు. ఎన్ఈపి (నూతన జాతీయ విద్యా విధానం) లో భాగంగా అమలు జరుపుతాము అని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే బాధిత విద్యార్థులు అందరిని కలుపుకొని పరిపాలన వ్యవస్థను స్తంభింపజేసి సామూహిక దీక్షకు యూనివర్సిటీలో కూర్చుంటాం. అని హెచ్చరిస్తున్నాము ఈకార్యక్రమంలో బాధిత విద్యార్థులు చంద్రశేఖర్, సంజీవ్ నాయక్, రాజశేఖర్, పవన్, ప్రకాష్, మురళి, సుదర్శన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్...

- వారి వద్ద నుండి మద్యం ద్విచక్ర వాహనం స్వాధీనం... సిఐ సుబ్బరాయుడు..

గోరంట్ల ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో మండల పరిధిలో రెండు వేరువేరు చోట్ల అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్దనున్న మద్యాన్ని, ద్విచక్ర వాహనాలనుస్వాధీనం చేసుకొని అరెస్టు చేసి,కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ సుబ్బరాయుడు తెలిపారు. సి ఏ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు... మండల పరిధిలో కాగానపల్లి వద్ద కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలూకా వడ్డెరహళ్లి గ్రామానికి చెందిన నంజం డప్ప కుమారుడు చంద్రశేఖర్( 35)మరియు ఇదే గ్రామానికి చెందిన రంగప్ప కుమారుడు రామ్మోహన్(35) అను ఇరువురు వ్యక్తులు కే ఏ 40 కె 1804 నంబరు గల ద్విచక్ర వాహనంలో 384 (90మీ. లీ ) హై వాట్స్ విస్కీ పాకెట్స్ అక్రమంగా తరలిస్తున్న తరుణంలో పట్టుకున్నట్లు... అదేవిధంగా మండల పరిధిలోని బూదిలి గ్రామ శివార్ల లలో బూది లి గ్రామానికి చెందిన జయరాం నాయక్ కుమారుడు చరణ్ నాయక్ కుమార్( 30) అను వ్యక్తి వద్ద నుండి (90మీ. లీ)192 హై వాట్స్ విస్కీ పాకెట్స్ స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు.

## అన్నాక్యాంటీన్లు మూసేసి పేదల కడుపు కొట్టిన వై.సి.పి.ప్రభుత్వం.

తెలుగుదేశం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు పునరుద్దరిస్తాం.ధర్మవరం దేశం నాయకులు.



ధర్మవరం. ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

తమ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించడం జరుగుతుందని పట్టణ తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల పాత అన్న క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పేద ప్రజలు,ఆసుపత్రికి విచ్చేసిన రోగులు ఉచిత భోజన సౌకర్యాన్ని వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్లను మూసేసి పేదవాడి కడుపు కొట్టిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పట్టణాలు,మండలాల్లో మందు షాపులు ఫుల్ అన్నాక్యాంటీన్లు నిల్ అనే స్థాయిలో పరిపాలన కొనసాగుతోందన్నారు.ఇది ఇలాగే కొనసాగితే రాబోవు కాలంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెప్పగలరన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అప్పుడు నియోజకవర్గ కేంద్రాలు,మండల స్థాయిల్లో అన్న క్యాంటీన్లు నెలకొల్పి పేదవాడి కడుపు నింపుతామని తెదేపా నాయకులు అన్నారు.కార్యక్రమంలో దేశం నాయకులు పురుషోత్తం గౌడ్, వెంకటేష్ బాబు, కేశగాళ్ళ శ్రీనివాసులు, అంబటి సనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదానికి గురైన అనంతపురం పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు బెస్త అమర్నాథ్ ని పరామర్శించిన

శింగనమల నియోజకవర్గ ద్వీసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

**శింగనమల, ఫిబ్రవరి 13 మనం న్యూస్ :** మండలం పరిధిలోని గుమ్మేపల్లి గ్రామం వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లిన బెస్త అమర్నాథ్ పాము కాటు గురై అనంతపురం నందు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గ ద్వీసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు వెళ్లి పరామర్శించి వైద్య సేవలపై ఆరాధించడం జరిగింది. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కూళ్ళాయప్ప, యం.ఆదినారాయణ, పార్లమెంటు బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమల నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు



# శివరాత్రికి ఆర్టీసీ ఆఫర్...

- ప్రత్యేక బస్సుల ఏర్పాటు..
- అందుబాటులో దర్శన టికెట్లు...

**నో అదనపు చార్జీలు.. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి.. ఆర్టీసీ కడప జోన్ రీజియన్ చైర్పర్సన్ మాల్యవంతం మంజుల..**

**అనంతపురం, ఫిబ్రవరి 13 మనం న్యూస్:**

అందరికీ రాబోవు మాఘమాస శివరాత్రి సంధర్భంగా ఆ మహా శక్తి స్వరూపుడైన, సృష్టి, స్థితి, లయకారుడైన శివుడి ఆశీర్వాదాలు అందరికీ లభించాలని, ఈ సంధర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగస్తులు, ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటు ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్ ఇస్తున్నట్లు ఆర్టీసీ కడప జోన్ రీజియన్ చైర్పర్సన్ మాల్యవంతం మంజుల తెలిపారు. ఈనెల 18న మహా పర్వదినం శివరాత్రి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ శైవ ఖేత్రాలకు దాదాపు 3,500 స్పెషల్ బస్సులను ప్రయాణీకుల కోసం సిద్దము చేశామన్నారు. అందులో భాగంగా, కడప జోన్ పరిధిలో దాదాపు 1089 బస్సులను, ప్రయాణీకుల రద్దీని బట్టి అదనపు బస్సులను సిద్ధంగా ఉంచడము జరిగినది. అనంతపురము, సత్య సాయి జిల్లాలు – 120 బస్సులు – శ్రీశైలం, పోలతాల (తాడిపత్రి దగ్గర), లేపాక్షి (హిందూపురము దగ్గర), తిమ్మమ్మ మర్రిమాను (కదిరి దగ్గర) మరియు హేమావతి (మడకశిర దగ్గర) కర్నూలు, నంద్యాల జిల్లాలు – 487 బస్సులు – శ్రీశైలం, సంగమేశ్వరం, కొలను భారతి, రుద్రకోడు (ఆత్మకూర్ దగ్గర), మహానంది, ఓంకారం, భోగేశ్వరమ్ (నంద్యాల దగ్గర), యాగంటి (బనగానపల్లి దగ్గర), జగన్నాథ గట్టు (కర్నూల్ దగ్గర), గురజాల (యెమ్మిగనూర్ దగ్గర), బ్రాంహ గుండం (డొన్ దగ్గర), వై.ఎస్.ఆర్. (కడప), అన్నమయ్య జిల్లాలు 482 బస్సులు శ్రీశైలం, పోలతాల, నిత్యపూజ కోన (కడప దగ్గర), లంకమళ్ళ, బ్రాంహంగారి మటం (మైదుకూరు దగ్గర), ఏ. దేవలాలు, సంగమేశ్వరం, కన్యాతీర్ధం (ప్రొద్దుటూరు దగ్గర), హత్యరాల (రాజంపేట దగ్గర), ఆలూరి కోన (జమ్మలమడుగు దగ్గర). అదనపు సిబ్బందిని, అధికారులు కూడా ఈ ప్రత్యేక బస్సులను ప్రయాణీకుల సౌకర్యం కొరకు నడుపుటకు అన్ని స్థాయిల అధికారులు సన్నద్ధంగా ఉన్నారన్నారు. మరీ ముఖ్యముగా డీజల్ రేటు పెరిగినప్పటికీ కూడా ఎటువంటి అదనపు చార్జీలు పెంచకుండా గత సంవత్సరము శివరాత్రి సందర్భంగా వసూలు చేసిన అతి తక్కువ చార్జీలతో నే ఇప్పుడు కూడా నడుపుచున్నామని పేర్కొన్నారు అదనపు బస్సులకు ఎటువంటి అదనపు చార్జీలు లేవు అన్న విషయము ప్రజలు గమనించి శివరాత్రి సందర్భంగా ఆ పరమశివుడి కృపనకు పాత్రులు కావాలని కోరారు. ప్రయాణీకులకు శ్రీశైలం దేవస్థానంలో దర్శనానికి సంబంధించి ఏపీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ లలో ముందస్తు బుకింగ్ సౌకర్యం కలదు. ప్రయాణీకులు తమ ప్రయాణానికి సంభందించిన టికెట్లతో పాటూ దర్శనానికి సంబంధించిన టికెట్లను ముందస్తుగానే పొందవచునన్నారు. కావున, ప్రజలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కడప జోన్ రీజియన్ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల విజ్ఞప్తి చేశారు.

# సచివాలయం సిబ్బంది పై కలెక్టర్ ఫైర్

## - కలెక్టర్ వచ్చినప్పుడే డ్రస్ కోడ్



**చిలమత్తూరు, ఫిబ్రవరి 13 మనం న్యూస్ :**

చిలమత్తూరు మండల కేంద్రం లో గాల దేమకేతేపల్లి . టేకులోడు పంచాయితీలలో గ్రామ పంచాయతీ సచివాలయన్ని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు..తనిఖీల్లో భాగంగా సచివాలయం లో సమయపాలన పాటించడం.డ్రస్ కోడ్ గాని ,రికార్డ్స్ పరంగా కానీ సచివాలయం సిబ్బంది తగిన నిబంధనలు పాటించకుండా నిర్లక్షం వహిస్తున్నారు అని సచివాలయం పై కన్నేర చేశారు ..ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు అంటూ వాటిని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు...

**కలెక్టర్ వచ్చినప్పుడే డ్రస్ కోడ్**

మండల కేంద్రం లో సచివాలయం సిబ్బంది జిల్లా కలెక్టర్ తమ సచివాలయం కి తనిఖీలకు వచ్చినప్పుడే డ్రస్ కోడ్ గుర్తు వస్తుంది .మిగిలిన సమయం లో వారికి ఇష్టం వచ్చిన డ్రస్ కోడ్ పాటించడం లో మండలంలో సచివాలయం సిబ్బంది పై మండల ప్రజలు తీవ్ర విమర్శలు కురిపిస్తున్నారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

మొదటి పేజీ తరువాయి



నాలుగేళ్ల పాలనలో పరిశ్రమల ఏర్పాటులో, సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్య వ్యవస్థను కూడా జగన్ రెడ్డి అధోగతి పాలు చేశాడన్నారు. జగన్ పాదయాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని,ప్రతి ఏటా జాబ్ క్యాలెండరు విడుదల ఒట్టి భ్రమగా మిగిలిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ జిల్లాలో కీయా, సేల్ కాన్ వంటి పరిశ్రమలతో వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. కర్ణాటక ప్రభుత్వం ఎగువభద్ర ప్రాజెక్టు పనులు చేపడితే, రాయలసీమకు భవిష్యత్తులో జలగండం తప్పదని కాలవ ఆందోళన చెందారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరానికి కేంద్ర నిధులు రాబట్టడంలో జగన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ఎగువభద్రకు ఇటీవల కేంద్ర బడ్జెట్లో రూ. 5300కోట్లు కేటాయించడం వైసీపీ ఎంపీల అసమర్ధతకు నిదర్శనమన్నారు. ఎగువ భద్ర ప్రాజెక్టుపై జగన్ సర్కారు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. రాయలసీమలో తెలుగుదేశం ప్రభుత్వంలో పనులు జరిగిన సాగు నీటి ప్రాజెక్టులను జగన్ రెడ్డి ఎందుకు ముందుకు తీసుకుపోవడం లేదని కాలవ నిలదీశారు. చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లో రాయలసీమ నీటి ప్రాజెక్టులకు పదివేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో సాగు నీటి ప్రాజెక్టుల కోసం అందులో పాతిక శాతం కూడా ఖర్చు పెట్టలేదని కాలవ మండిపడ్డారు. ఎగువ భద్ర ప్రాజెక్టు పనులను తక్షణమే ఆపకపోతే రాయలసీమ జిల్లాల్లోని రైతులను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, హనుమంత రెడ్డి, గిరిమల్లప్ప, లాలేప్ప, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, కాదలూరు మోహన్ రెడ్డి, కేపి దొడ్డి నాగరాజు, ఆనంద్ రాజు, జిల్లా కార్యదర్శులు బండి చిన్న, బోజరాజ్, క్లస్టర్ ఇంఛార్జీ ఇనాయత్, బంగి శంకర్, జీలాన్, వన్నా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఓలు, హెూం గార్డులకు కంటి పరీక్షలు.

**అనంతపురం. ఫిబ్రవరి 13 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు పీఎస్వోలు,మొబలైజేషన్ లో ఉన్న హెూంగార్డులకు సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక పోలీస్ షాదీఖానాలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఏ.హనుమంతు పర్యవేక్షణలో ప్రతీ ఒక్కరికి వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో కంటి పరీక్షలు జరిగాయి.





# వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని ఎంఆర్ఓ కు వినతి

## చెన్నేకొత్తపల్లి మండల వాల్మీకులు

**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 13 మనం న్యూస్:**

స్థానిక మండల కేంద్రము నందు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు స్థలము కేటాయించాలని రాజకీయ పార్టీలకు అతీతంగా సోమవారం తహసిల్దార్ సుబ్బలక్ష్మి కి ఎం .ఆర్. ఓ కార్యాలయానికి వాల్మీకులు (బోయలు) వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి మండల వాల్మీకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన

## - ముంటిమాడుగు కేశవరెడ్డి

**గార్లదిన్నె, ఫిబ్రవరి 13 మనం న్యూస్:**



బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ని జన చైతన్య నగర్ నివాసం ఉంటున్న చేపల వరదరాజు కుమారునికి ఆరోగ్యం బాగాలేనందున మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన లినిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నిరీక్షణ...!




తహసీల్దార్ కార్యాలయం

ముదిగుబ్బ ఫిబ్రవరి 13, మనం న్యూస్..

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీ, ప్రభుత్వానికి వారధిలా ఉండాలి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది. బాధ్యత కలిగిన ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాల్సి వుంది. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సివుంది. ఉద్యోగులు పని చేసే చోటే స్థానికంగా ఉండి ప్రజల పక్షాన ఉండి వారికి వెన్నుదన్నుగా నిలవాల్సివుంది. సమస్యల పరిష్కారం మాట దేవుడెరుగు, కనీసం ప్రజలకు అందుబాటులో వుండాల్సిన అధికారులు సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కానీ అధికారులు మాత్రం వారు వచ్చినప్పుడే విధులు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నది అక్షర సత్యం..ఇదే కోవకు చెందినదే ముదిగుబ్బ తహసీల్దార్ కార్యాలయం..

కట్ చేస్తే... ప్రతి రోజూ పట్టాదారు పాసు పుస్తకాలు, పంట పొలాల హద్దులు, భూసంబంధిత సమస్యలు, ఇళ్ళు లేని నిరుపేదలు, వ్యవసాయ పొలాలు, వాటి భాగ పరిష్కారాల వివాదాలు, రాస్తా సమస్యలు, రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు తదితర పనుల కోసం మండల వ్యాప్తంగా సుదూర గ్రామాల నుంచి ఎంతో వ్యయ ప్రయాసాల కోర్చి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. అయితే ఇక్కడ ఉదయం నుంచి అధికారులు, సిబ్బంది కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి పట్టిందని బాధితులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ఉదయం 10గంటలకే తహసీల్దార్ తో పాటు, కార్యాలయ సిబ్బంది రావాల్సివుంది. ఇక్కడ మాత్రం అలాంటి దాఖలాలు కానరాలేదు. సమయపాలన పాటించకుండా ఎప్పుడు పడితే అప్పుడు రావడం ఇక్కడ పరిపాటైంది. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సీఎస్ డిటి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లాంటి అధికారులతో పాటు కార్యాలయ సిబ్బంది వేరే ప్రాంతాల నుండి వచ్చి వెళ్తుంటారు. ముఖ్యంగా తహసీల్దార్, డీటీ కారులో వస్తుంటారు. ఆ కారు రాక కోసం దరఖాస్తుదారులు ఎదురుచూడడం తప్పని సరి అయింది. అధికారులు రాక కోసం కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని మరీ ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇలా గంట, రెండు గంటల కొద్దీ నిరీక్షించి బేజారుపడుతున్న సందర్భాలు కోకొల్లలు. కార్యాలయానికి బాస్, ఇతర అధికారులు లేకపోవడంతో ఆఫీస్ వెలవెలబోతోంది. అయితే కారు హారన్ శబ్దం వినబడగానే అందరూ ఒక్కసారిగా లేచి నిలబడతారు. తీరా అధికారులు రాగానే సిబ్బంది కూడా కాస్త వెనుకా, ముందు రావడం, దరఖాస్తుదారులు ఒక్కసారిగా తాము ముందు, లేదు తామే ముందు అంటూ ఎగబడడం గందరగోళానికి దారి తీస్తోంది.

**సర్కారు ఉత్తర్వులు బేఖాతరు:**

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల దాకా విధుల్లో ఉండి ప్రజలకు అందుబాటులో వుండాల్సి ఉంది. పాలనాపర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఈ మేరకు 2022 అక్టోబర్ 17 తేదీ నుంచి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. అంతే కాకుండా ఇటీవల ముఖ ఆధారిత హాజరు కూడా ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టారు. ఎన్ని ఉత్తర్వులు ఇచ్చినా అధికారుల ఉద్యోగుల్లో ఎలాంటి మార్పు లేకపోవడం దారుణం. ప్రభుత్వం ఎలాంటి జీఓలు తెచ్చినా, ఎన్ని ఆంక్షలు విధించినా మా రూటే వేరు అన్న చందంగా ఉద్యోగుల చెవికెక్కడంలేదని, ఉద్యోగుల తీరు పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా ఉద్యోగుల్లో కదలిక వస్తుందో.. రాదో వేచి చూడాలి మరి..

## రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు..

### - రైల్వే ఆర్పిఎఫ్.సీఐ.బోయ కుమార్

ధర్మవరం. ఫిబ్రవరి 13మనం న్యూస్ :



ధర్మవరం రైల్వే డివిజన్ పరిధిలో రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే సహించేదిలేదని కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే ఆర్పిఎఫ్ సిఐ బోయ కుమార్ పేర్కొన్నారు. భారతీయ రైల్వే అధికారుల ఆదేశాల మేరకు ఇకనుంచి రైల్వే ఆస్తులపై ఎటువంటి దాడులు చేసినా ఉపేక్షించేది లేదన్నారు.రైల్వే చట్టం ప్రకారం జైలు శిక్ష ఉంటుందన్నారు. రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్, లేదా మేజర్ తప్పిపోతే నూతనంగా రైల్వే వారు ఏర్పాటు చేసిన భారతీయ వెబ్సైట్లో మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ఐఆర్ తయారికి మునుపే తప్పిపోయిన వారి గురించి ప్రాథమిక సమాచారాన్ని ఈ వెబ్సైట్లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఇటీవలే టెక్నాలజీతో వందే భారత్ రైలుపై దాడులు జరిగిన విషయాన్ని అయన గుర్తు చేశారు. భారతీయ రైల్వే వెబ్ సైట్ లోని పలు విషయాలను ప్రజలకు పూర్తి దశలో అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే రైల్వే ఆస్తులకు భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. ట్రాకులపై రాళ్లు, కట్టెలు ఉంచడం, రాళ్లతో దాడులు చేయడం చట్ట విరుద్ధమన్నారు. దీనివల్ల ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. మద్యానికి బానిసైన కొందరు యువకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన సంఘటనలు గతంలో జరిగాయన్నారు. అటువంటి వారికి దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. రైల్వే ఆస్తులను కాపాడటంలో ప్రజలకు కూడా కనీస బాధ్యత ఉందన్నారు.

## ఘనంగా కళాశాల వార్షికోత్సవం...



గోరంట్ల ఫిబ్రవరి 13 మనం న్యూస్ : గోరంట్ల పట్టణంలోని శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో 10వ కళాశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాల కరెస్పాండంట్ పెద్దరాసు సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ పెద్దరాసు సుబ్రమణ్యం మాట్లాడుతూ.....విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసానికి చేరుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుని విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా ప్రతిఒక్కరూ ఇష్టపడి చదవాలని తెలియజేసారు. తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను నెరవేర్చే విధంగా మీ కలలను సాకారం చెలుకునే విధంగా పాటు పడాలని రాష్ట్ర, దేశ భవిష్యత్తు కొరకు పాటి పడాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం లక్ష్మీనారాయణ, శంకర్, బాల మోహన్, హరీష్, నంద గోపాల్, లక్ష్మీ, గోవిందు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో జగనన్న మనకిచ్చిన గౌరవం అదే

### -ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి






గార్లదిన్నె, ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

స్వాతంత్రం వచ్చిన తర్వాత జగనన్న సంక్షేమ పథకాల తరహాలో దేశంలోనే ఎక్కడా అమలు జరగలేదని ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. గార్లదిన్నె మండలం ఎగువపల్లి దగ్గర వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో సచివాలయం కన్వీనర్లు,వాలంటీర్లు, గృహసారథుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం నేతలు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. ఎవరైనా జనం వస్తున్నారా?అని ప్రశ్నించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్నారు. దాన్ని కొనసాగించలేకపోయారు. ఇప్పుడు లోకేష్ పాదయాత్ర అన్నారు. జనం లేక ఒకవైపు, ఈయన నడవలేక ఒకవైపు గందరగోళంగా మారింది. మరి డబ్బాలు కొట్టుకుని రాష్ట్రానికి తెలుగుదేశం ఎంతో చేసిందని చెప్పుకు తిరుగుతున్నారు కదా... మరి ఆ పార్టీకి 23 సీట్లే ఎందుకు వచ్చాయి? అని ప్రశ్నించారు. జగనన్నకు ఎందుకు 151 వచ్చాయని అడిగారు. ఎందుకంటే నాయకుడు అన్నవాడిపై జనానికి నమ్మకం ఉండాలి. అది చంద్రబాబు కోల్పోయాడు. జగనన్న నిలబెట్టుకున్నాడని చెప్పారు. ఇంటికొక ఉద్యోగం అన్నాడు, రైతు రుణ మాఫీ అన్నాడు, డ్వాక్రా రుణాల మాఫీ లేదు, బంగారం విడిపిస్తానన్నాడు, అదీ లేదు. 600 పచ్చి అబద్ధాలు చెప్పి, 2014లో ఎన్నికలకు వెళ్లాడు. పేదవాడెప్పుడు ఆశతో ఉంటాడు. అలాగే ఓటు వేశాడు. చివరికి హతాశయుడయ్యాడు అందుకే తిన్నగా ఇంటికి పంపించాడని అన్నారు. జనరల్ గా ఎమ్మెల్యేలు ఊళ్లలోకి వెళ్లాలంటే భయపడతారు. ప్రజలు ప్రశ్నిస్తారు, అది జరగలేదు, ఇది జరగలేదని అంటారని వెళ్లరు. కానీ మన పార్టీ ఎమ్మెల్యేలు ధైర్యంగా ముందుకెళుతున్నారు. ఇది ప్రజల దగ్గర మనందరికి జగనన్న ఇచ్చిన గౌరవంగా చెప్పాలి అన్నారు.

రాబోయే కాలంలో ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రూ. 2 లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా ప్రజలకి అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇక నగదు రూపంలో కూడా పరోక్షంగా మరో రూ.1.50 లక్షల కోట్లు అందించాడని అన్నారు. మనంగానీ ఈసారి జగనన్నను గెలిపిస్తే వచ్చే 20 సంవత్సరాల్లో ఆంధ్రరాష్ట్రంలో పేదవాడు అనేవాడు ఉండడని తెలిపారు. గృహ సారథులు, వాలంటీర్లపై ఉన్న నమ్మకంతో జగనన్న వారిపై బృహత్ కార్యాన్ని పెట్టాడని అన్నారు. అందుకే 175 సీట్లు తీసుకొచ్చి జగనన్నకు అందిద్దాం. అలాగే 2019 ఎన్నికల్లో మన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి వచ్చిన మెజార్టీకన్నా ఎక్కువ తీసుకువచ్చి ఆమెను గెలిపించుకుందామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు వలివేడు రాజారెడ్డి , మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తరిమెల ప్రదీప్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎంపీపీ వెంకట్ నారాయణ, ,ఎంపీటీసీలు, సర్పంచులు, ,కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్లు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# చేనేత పై విధించిన జిఎస్‌టి ని ఎత్తివేయాలి.

## దేశం చేనేత విభాగం నాయకుల డిమాండ్.



ధర్మవరం. ఫిబ్రవరి 13 మనం న్యూస్ :

చేనేత పరిశ్రమపై విధించిన జిఎస్‌టి ని ప్రభుత్వం ఎత్తివేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టి డి పి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వం చేనేతలపై చూపిస్తున్న వివక్షతను ఖండించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతల సంక్షేమం కోసం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేతలను ఆదుకునేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.పట్టు చేనేత పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచిన ధర్మవరంలో 13,650 మంది చేనేత కార్మికులకు ముడిపట్టుపై సబ్సిడీని అందించడం జరిగిందన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముడి పట్టు సబ్సిడీని ఆటకెక్కించిందన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలు చీరల తయారికి వినియోగించే పట్టు ముడి సరుకులైన వార్పు, సప్పురి ధరలు తక్కువగా ఉండేవన్నారు.నేడు రెట్టింపు పెరిగాయన్నారు.ఇది వై సి పి ప్రభుత్వ అసమర్థత కాదా? అని వారు ప్రశ్నించారు. ధరల నియంత్రణలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా ఒక్కొక్క చేనేత కార్మికునికి 30 వేల రూపాయల విలువగల చేనేత పనిముట్లు అందించడం జరిగిందన్నారు. నేడు చేనేత పనిముట్లు ఎవరికీ అందడం లేదని తీవ్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి చేనేత కార్మికునికి లక్ష రూపాయల సబ్సిడీ, లక్ష రూపాయల బ్యాంకు రుణం అందేదన్నారు.ప్రతి చేనేత కార్మికునికి చేనేత మగ్గం మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం వాటినన్నింటినీ రద్దు చేసి, చేనేతలకు తీరని ద్రోహం చేసిందన్నారు. అదేవిధంగా గత తెదేపా ప్రభుత్వ హయాంలో ధర్మవరం పట్టణంలో దాదాపు 8,000 మంది చేనేత కార్మికులకు పెన్షన్లు అందజేస్తే వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు మూడువేల పెన్షన్లు తొలగించిందన్నారు. ప్రస్తుత ధర్మవరం ఎమ్మెల్యే అప్పటి ప్రతిపక్ష నేత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకునేందుకు జోలె పట్టి పట్టణంలో కొంత సొమ్మును వసూలు చేసి ఇవ్వడం హర్షాదాయకమని కానీ ఇప్పుడు ఒక్క ధర్మవరం పట్టణంలోనే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు, ఆకలి చావులకు బలయితే కనీసం వారి కుటుంబాలను పరామర్శించడానికి కూడా సమయం లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఆత్మహత్య చేసుకున్న 60 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు ఇప్పటివరకు ఒక్క నయా పైసా కూడా వైసిపి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్యగా ప్రభుత్వ చేతకానితనంగా వారు అభివర్ణించారు. ప్రస్తుతం చేనేత వర్గాలపై విధిస్తున్న జీఎస్టీని తక్షణమే రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం నాయకులు డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు చేనేతలకు సబ్సిడీపై 100 యూనిట్లు కరెంటు ఇస్తామన్న హామీని అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు డిమాండ్ చేశారు.గతంలో వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ధర్మవరంలో చేనేతలు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపి 45 సంవత్సరాలకే చేనేతలకు ఇస్తామన్న పెన్షన్ హామీ ఎప్పుడు అమలు చేస్తారో తెలపాలని తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు డిమాండ్ చేశారు. మదనపల్లి నీరుగట్టుపల్లిలో జాతీయ చేనేత కార్యదర్శి సిబ్బల లక్ష్మీనారాయణ స్థానిక ఎమ్మెల్యే ఎదుట చేనేత సమస్యలను ప్రస్తావించినందుకు అతడిని పోలీసు కేసులతో వేధించడం దుర్మార్గమైన చర్యయని వారన్నారు. చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై చేనేత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు. అన్ని ప్రజాసంఘాల ద్వారా చేనేత సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని దేశం చేనేత విభాగం నాయకులు అన్నారు. సమావేశంలో నాయకులు చారుగుండ్ల ఓబిలేసు, పురుషోత్తం గౌడ్, మూర్తి,తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎఫ్ ను బలపరుస్తున్న డాక్టర్ పోతుల నాగరాజు ను గెలిపించండి

## - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లోకేష్

డి. హీరెహాల్ మనం న్యూస్ :

2023 మార్చి నెలలో జరుగుతున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కడప,కర్నూల్, అనంతపురం నియోజకవర్గ అభ్యర్థి పిడిఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్) బలపరుస్తున్న డాక్టర్ పోతుల నాగరాజు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లోకేష్ కోరారు. సోమవారం రైతు సంఘం, సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి మండల కేంద్రంలో సచివాలయ ఉద్యోగులు మరియు పట్టభద్రుల ఓటర్లను కలిసి డాక్టర్ పోతుల నాగరాజు ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ లోకేష్ మాట్లాడుతూ, డాక్టర్ పోతుల నాగరాజు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, కర్షకుల సమస్యల పరిష్కారానికి చేపట్టినటువంటి ఆందోళన కార్యక్రమంలో ముందుండి వారి సమస్యలపై గళం విప్పేవారని కొనియాడారు.నిత్యం ప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను చేస్తున్న వ్యక్తి అని అన్నారు.ఇలాంటి వ్యక్తిని పిడియఫ్ తో పాటు అనేక ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు తనని బలపరుస్తూ గెలుపున కు నా సాయశక్తుల కృషి చేస్తున్నాయని, ఇలాంటి వ్యక్తి శాసనమండలిలో ఉండటంవల్ల ప్రజలు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటి తనంగా కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై గళం విప్పడానికి ఒక మంచి అవకాశం గా భావించి ప్రతి ఒక్క పట్టభద్రులు ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు హెచ్ మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ నాయకులు శివరాజ్, సిఐటియు నాయకులు లింగన్న, ఎర్రి స్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# జంతుబలి నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలి : స్వామిదయానంద పిలుపు.




బళ్లారి, ఫిబ్రవరి 13 మనం ప్రతినిధి. :

దేశంలో జంతుబలి నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు పరచాలని, విశ్వ ప్రాణి కళ్యాణమండలి అధ్యక్షుడు, శ్రీ దయానంద స్వామి పిలుపునిచ్చారు. సోమానం పత్రికా భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జంతు బలి నిషేధ చట్టాన్ని అమలుపరిచే 60 సంవత్సరాలు గడిచిన, ప్రభుత్వ ఆదేశాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని వాపోయారు. సమాజంలో జంతుబలి నిషేధంపై విద్యావంతులు అవగాహన కల్పించాలని, చట్టాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని అప్పుడే దేశంలో సంపూర్ణంగా జంతుబలి నిషేధం జరుగుతుందన్నారు. తాము రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో జాతరలు ఉత్సవాలు లాంటి పేర్లతో జంతుబలి జరగకుండా శ్రమిస్తున్నట్టు వివరించారు. మాంసాహార విషయం వ్యక్తిగత అభిప్రాయమని, కానీ దేవుడి పేరుతో జంతుబలులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బళ్లారి జిల్లాలో సిరివార, గ్రామంలో, జాతర సందర్భంగా ఈనెల 14వ తేదీ మంగళవారం రాత్రి జంతువులలు జరిగే సమాచారం తనకు ముందుగా తెలిసిన అందువల్ల జిల్లా అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు అన్నారు. జిల్లా అధికారి జిల్లా ఎస్పీ ఈ విషయంపై దృష్టి సారించి జంతుబలి జరగకుండా నిషేజానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మరో విషాదకర విషయం ఏమిటంటే మన దేశంలో, గోమాతగా పూజించే హిందువులు, జంతుబలులకు ముందు కావడం విచారకరం అన్నారు. మనదేశంలో నుండి విదేశాలకు మాంసం రవాణా అవుతున్నట్టు, ప్రభుత్వం మౌన పాత్ర పోషించడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. తమ సంఘం నేతృత్వంలో జంతు బలి నిషేధంతోపాటు, పరిసరాల సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం లాంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సందర్భంగా విలేకరుల సమావేశంలో సునంద దేవి, కార్యదర్శి భరత్ సేన, సంఘం ప్రముఖుడు శివశంకర్ పాటిల్, జీతాలతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారి కార్యాలయానికి వెళ్లి జిల్లా అధికారి పవన్ కుమార్ మాలపాటిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.



# మానెంపల్లి పంచాయితీ సర్పంచ్ నిర్మలమ్మ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్.

లేపాక్షి , ఫిబ్రవరి 13 మనం న్యూస్

మానెంపల్లి పంచాయితీ గౌరిగానిపల్లి గ్రామం నందు సర్పంచ్ నిర్మలమ్మ వారిభర్తవేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరిగానిపల్లి గ్రామం లో క్రికెట్ టోర్నమెంట్నునిర్వహించడంజరిగింది ఈ టోర్నమెంట్ లో మానెంపల్లి చుట్టూ ప్రక్కల వున్న గ్రామాల్లోయువకులు టోర్నమెంట్లోపాల్గోనడం జరిగింది మూడురోజుల పాటు ఈ టోర్నమెంట్ జరగడం జరిగింది చివరికి ఫైనల్ కు గౌరిగానిపల్లి జట్టు ,జగరెడ్డి పల్లి జట్టు రావడం జరిగింది ఈరోజు ఫైనల్ మ్యాచ్ లో గౌరిగానిపల్లి జట్టు విన్నర్ గా, జగరెడ్డిపల్లిజట్టు రన్నర్ నిలవడం జరిగింది. గెలుపు పోందిన జట్టులకు సర్పంచ్ నిర్మలమ్మ చేతులుమీద గా బహుమతులను మొదటి బహుమతిని గౌరిగానిపల్లి జట్టుకు 12,000/- రూ ,రెండవ బహుమతి జగరెడ్డిపల్లి జట్టు కు7,000/- రూ లను నగదును అందించడం జరిగింది . ఈకార్యక్రమం లో సర్పంచ్ నిర్మలమ్మ, వేణుగోపాల్ రెడ్డి,శంకరప్ప , రఘునాథ్ రెడ్డి,వెంకటచలపతి(చలిస్వామి), ఆశ్వత్తప్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా ప్రజా సమస్యలు పరిష్కరించండి.

## - జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి.

**అనంతపురం. ఫిబ్రవరి 13 మనం న్యూస్:** చట్ట పరంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్. పి.పక్కిరప్ప కాగినెల్లి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అయన స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా ఎస్ పి కి విన్నవించుకున్నారు. అర్జీలు సమర్పించారు.మొత్తం 76 పిటీషన్లు వచ్చాయి.ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడారు. ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు



అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# కురువల పేదింట్లో మెరిసిన ఆణిముత్యం....

**- అభినందనలు తెలియజేసిన బంధుమిత్రులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ...**

**గోరంట్ల ఫిబ్రవరి 13 మనం న్యూస్ :**

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం లోని జానకంపల్లి గ్రామానికి చెందిన బెల్లం నాగార్జున శాంతమ్మ దంపతులకుమార్తె బెల్లం గజలక్ష్మి ప్రతిమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా డాబా గంగాధర్అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరువు పలువురు నాగార్జున కుల బంధుమిత్రులు పలువురు అభినందన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మరియు పలువురు కులజులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ..... బెల్లం నాగార్జున కు ఇద్దరు సంతానం వారిలో ఒక కుమారులు ఒక కుమార్తె ఉన్నారు,కుమార్తె బెల్లం గజలక్ష్మి సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ అనస్తీసియా టెక్నాలజీ బెంగళూరు కళాశాలలో బిఎస్సి కార్డియాకేర్ టెక్నాలజీలో విద్యను అభ్యసిస్తూ,ఈ సంవత్సరం నిర్వహించిన పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించి పలువురికి ఆదర్శంగా నిలచింది.. ఈ సందర్భంగా పలువురు బంధు మిత్రులు,కులజులు విద్యార్థిని బెల్లం గజలక్ష్మి కి అభినందనలు తెలియజేస్తూ గజలక్ష్మి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఈ విషయం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందనీ రాబోవు కాలంలోప్రజా



సేవలో మంచి సేవ చేయడానికి ముందు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు వై సుబ్బారెడ్డి, జిల్లా కురువ సంఘం నాయకులు కేసాని ఆదినారాయణ, శాంతమ్మ, నాగార్జున, నారాయణస్వామి, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర, కిష్టప్ప, సురేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కేశప్ప, నాగప్ప, రాజేంద్ర, గిరక నాగేంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ ఇనోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ పై చర్యలు తీసుకోండి.

**- ఆర్.యు.ఎస్.ఎఫ్, ఎన్ ఎస్ ఎఫ్ నాయకుల డిమాండ్.**

**ధర్మవరం. ఫిబ్రవరి 13 మనం న్యూస్**

సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇనోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్ యు ఎస్ ఎఫ్ నాయకులు పీక్కిలి మహేష్, ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు జగన్నాథరెడ్డి లు డిమాండ్ చేశారు.అగ్రికల్చర్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మనోహర్ ఒకరోజు ఫీజు ఆలస్యంగా చెల్లించడంతో అతడిని పరీక్షలకు అనుమతించలేదన్నారు. దీంతో అతడు మన స్థాపానికి గురై ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు. ఈ విషయంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డికి, విజయవాడలో ఉన్న తమ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేసినట్లు నాయకులు తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్ యు ఎస్ ఎఫ్ , ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

## పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా!!

**- రైతులపై విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తగదు**
**- విద్యుత్ అధికారులపై రైతన్నలు మండిపాటు**

**శెట్టూరు, ఫిబ్రవరి13(మనంన్యూస్) :**



రోడ్డు పై బైఠాయించినరైతులు

మండల పరిధిలోని చెర్లోపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు శ్వచ్ఛందంగా రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేయడం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదు పంటలు ఎండి పోతున్న పట్టించుకునే నాథుడు లేడని ముందే వేసవి కాలం ఈ సమయంలో విద్యుత్ సక్రమంగా సరఫరా చేయక పోవడం వలన రైతుల పంటలు పూర్తిగా ఎండి పోతున్నాయి.కావున వెంటనే ఉన్నతాధికారులు అయిన డిఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రోడ్డు మీద గంట పాటు రాస్తా రోకో చేయడం జరిగింది.మరియు శెట్టూరు సబ్ ఇన్స్పెక్టర్ యువరాజు గారు మరియు సిబ్బంది విద్యుత్ అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చిన రైతు లు మాత్రం కరెంట్ వారిని పిలిచాలని డిమాండ్ చేయగా అక్కడ ఉన్న జైకృష్ణని పిలిపించి పై అధికారులతో మాట్లాడి మీకు న్యాయం అయిన విద్యుత్ అందిస్తాము అని డివిజనల్ ఇంజనీర్ కు రైతుల సమక్షంలోపోను లో రైతులకు హామీ ఇవ్వడం ద్వారా ఈ సమస్యను నెల లోపల పరిష్కారం చేస్తాం అని అంతా వరకు ప్రస్తుతం ఉన్న సమయానికి విద్యుత్ సక్రమంగా ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతుల ధర్నాను విరమించారు.



## హేమావతిలో మూడవ రోజు కొనసాగిన సభ్యత్వనమోదు

**అమరాపురం,ఫిబ్రవరి 13,మనం న్యూస్:**

అమరాపురం మండలం హేమావతిలో 3వ రోజు కుంచిటివక్కలిగ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది. 3వరోజు మొత్తం 69మంది సభ్యత్వం తీసుకొన్నట్లు అధ్యక్షుడు బి.అనంతరాజు తెలిపాడు.కుంచిటిగ సముదాయ భవనం నిర్మాణం కోసం సభ్యత్వంతో పాటు కుమార్ రూ 1000, మంజునాథ్ రూ 1000, లింగన్న రూ 5000, రమేష్ రూ 4000, గుజ్జారప్ప రూ 1000, పుట్టరాజు రూ 5000, గోవింద రాజు రూ 50,000 విరాళంగా అనౌన్స్ చేశారు.సభ్యత్వంతో పాటు విరాళంగా అనౌన్స్ చేసిన వార%శీ%దరికి సంఘము తరుపున అధ్యక్షుడు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షుడు హలుకూరు కాంతారాజు,డైరక్టర్లు రామలింగప్ప,సి.సి గిరి బి.కాంతరాజు,నాయకులు తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించిన హేమావతి మంజునాథ్, భాస్కర్, తదితరులు కుంచిటిగ కులభాంధవులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ జిల్లా స్థాయి లో రెండవ స్థానం మండల విద్యార్థి యశ్వంత్

**అగలి మనం న్యూస్ ఫిబ్రవరి 13 :**

సత్య సాయి జిల్లా లోని పుట్టపర్తి లో జరిగిన సైన్స్ ఫెయిర్ జిల్లా స్థాయి లో ఏ పి మోడల్ స్కూల్, అగళి లో 9 వ తరగతి చదివిన పి. యశ్వంత్ రెండవ స్థానం లో నిలచాడు. సైన్స్ ఫెయిర్ కు పిల్లల తో పాటు టీచర్స్ షేక్ వలీఫతుల్లా, కృష్ణ మూర్తి హాజరు అయ్యారు. ఈ విజయం పట్ల టీచర్స్, ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేస్తున్నారు






## ల్యాబ్ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి.

**- ఏఐఎస్ఎఫ్ డిమాండ్.**

**ధర్మవరం. ఫిబ్రవరి 13 మనం న్యూస్ :**

ప్రాక్టికల్స్, ల్యాబ్ ఫీజుల పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ధర్మవరం సత్యకృప మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్.నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏ.ఓ.కు వినతిపత్రం సమర్పించారు.దధర్మవరంలోని సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం ల్యాబ్ ఫీజు, ఎగ్జామ్స్ ఫీజుల పేర్లతో ఇష్టారాజ్యాంగ వసూలు చేస్తున్నారన్నారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ లో విద్యార్థులకు ఎటువంటి కంప్యూటర్ శిక్షణ ఇవ్వకుండా కళాశాలను నడుపుతున్నారన్నారు. కనుక వెంటనే చర్యలు తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు జయవర్ధన్, కుమార్, చంద్ర, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ గా నందరాజనపల్లి నారాయణ

**అగళి మనం న్యూస్ ఫిబ్రవరి 13:**

అగళి మండలానికి వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ గా నందరాజనపల్లి నారాయణ ని పార్టీ అధిష్టానం నియమించినందుకు.పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కి అలాగే శాసనసభ సభ్యుల డా: యం. తిప్పేస్వామి కి నందరాజనపల్లి నారాయణ కృతజ్ఞతలను తెలియజేశారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మన పార్టీ నాయకులకు మరియు కార్యకర్త లకు ఎల్ల వేళల కృతజ్ఞుడైవుంటానని అలాగే రాబోవు ఎన్నికలలో మన నియోజకవర్గం లో మన పార్టీ విజయం సాధించిండానికి తనవంతు కష్టపడుతానని ఈ సందర్భంలో చెప్పారు.



అంబేద్కర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎక్కేటప్పుడు రైట్ సైడ్ చూస్తే 7 అంతస్తులతో బహుళ భవంతి, నగరపాలక నిబంధనల విరుద్ధంగా అదనపు నిర్మాణాలు..

# నోరు మెదపకుండా... 'మే'స్తున్నారు !!

కరోనా సమయంలో జరిగిన దోపిడి అంతా ఇంతా కాదు తాగే నీటి నుండి కార్మికులు చెత్త ఊడ్చె పరక వరకు అంతా దోపిడి పర్వం. నిజంగా దర్యాప్తు సంస్థలు నిఘా పెడితే మాత్రం అప్పనంగా మేసిన వారు తిన్నింటి వాసాలు లెక్క పెట్టాల్సిందే. మొక్కల పేరుతో, ముద్దుల పురం ఫిల్టరేషన్ ప్లాంట్ లో ఇసుక మార్చామని చెప్పి, కార్మికులకు పనిముట్లు అందించారని ఇలా ఒక్కటేంటి గాడి తప్పిన ప్లానింగ్ విభాగం

ఏసిపి వన్ శ్రీనివాసులు. ఇలా ఈయన ఒక్కటే కాదు. గతంలోనూ కమిషనర్ భాగ్యలక్ష్మి అనధికారిక కట్టడాలకు సంబంధించిన వివరాలు అందించడని చెప్పినందుకు ఓ ఇద్దరు ఉద్యోగులు సెలవు పెట్టి వెళ్ళిపోయారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంది. **ఇక మున్సిపల్ లేఅవుట్ స్థలాల విషయానికొస్తే..** ఒక అనంత నగరపాలక సంస్థ పరిధిలోనే రూ, వేల కోట్లు విలువైన మున్సిపల్ లేఅవుట్ స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం వాటన్నింటిని కూడా నగరపాలక అధికారులు స్వాధీనం చేసుకొని కారణంగా, గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చిన వారు తిరిగి అమ్మకాలు జరుపుతున్నారు. అందులో భాగమే బస్టాండ్ ఎదురుగా ఉన్న సెంట్రల్ పార్క్ స్థలం. ఇందులో ఏకంగా మన నగరపాలక అధికారులు నిర్మాణ అనుమతులు కూడా మంజూరు చేస్తుండడం గమనార్హం. ఇది ఒకటే కాదు గంగ, గౌరీ థియేటర్ పక్కన, ధర్మవరం రోడ్డు పూలే విగ్రహం పక్కన, జన్మభూమి రోడ్డు దగ్గర, మారుతి నగర్ పరిసర ప్రాంతాల్లో లెక్కకు మించిన మున్సిపల్ లే అవుట్ స్థలాలు ఉన్నాయి.

వీటన్నింటినీ రక్షించేవారు కనుచూపుమేరలో కనిపించడం లేదు. ఓ పాత్రికేయుడు రెండు అక్షరాల పత్రికలో పని చేసే సమయంలో రామ్ నగర్ లోని ఓ మున్సిపల్ పాఠశాల స్థలాన్ని రక్షించారు కూడా. ఆ స్థలం విలువ రమారమి రూ 5 కోట్లు పై మాటే.



శాంతినగర్ సర్కిల్ 48వ డివిజన్‌లో 7 అంతస్తులు, ఓ ప్రజా ప్రతినిధి బంధువు పేరుతో నగరపాలక నిబంధనల విరుద్ధంగా అదనపు నిర్మాణాలు..

ప్రస్తుతం అందులో వార్డు సచివాలయం నడుస్తూ ఉండడం నిజంగా అందుకు చొరవ చూపిన ఆ మహిళా ఐఏఎస్ కు మనం హాట్సాఫ్. పక్క ఆధారాలతో వరుస కథనాలు రాస్తున్న



మూడవ రోడ్డులో రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు ఇలా

మొదలు, పలువురు ముఖ్య అధికారులను డమ్మీలుగా మార్చి అర్హతకు మించి కీలక విభాగాలు అనుభవిస్తున్న వారు లేకపోలేదు. **నేడు నగరానికి సిడిఎమ్ఏ రాక** రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సిడిఎంఏ నేడు అనంతపురం నగరానికి రానునట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. మరి ఆయన ఎందుకోసం వస్తున్నాడో ఏమో తెలియాల్సి ఉంది.

ఇదిలా ఉంటే నగర పాలక సంస్థపై పలు దినపత్రికలు వరుస కథనాలు ప్రచురించే ప్రతిసారి అనారోగ్యం మాటునా సెలవులో ఇక్కడి అధికారులు వెళ్లిపోతుండడం గమనార్హం. ఐదు రోజులపాటు సెలవులో

వక్రమార్కుల బుద్ధి మాత్రం రోజు రోజుకి మందగిస్తూ, వారు బెదిరించడమే కాక, వారికీ అనుకూలమైన పోలీసులతో ఫోన్లో బెదిరింపులకు దిగుతూ ఉండడం విచారకరం.

నిజంగా మనం రాసింది అవాస్తవమైతే మాపై కోర్టులో డేఫార్మషన్ షూట్ వేయండి. అంతేకానీ మీ తాటాకు చెప్పట్లకు భయపడమని మరింత మా కలానికి పదును పెడతామని ఇందుమూలంగా సవినయంగా తెలియజేస్తున్నాం.



## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 13 :**

లేపాక్షి మండల కేంద్రంలోని బిసి కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ ఆదినారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ సిబ్బంది మరియు పిల్లల హాజరు పట్టిక మరియు పలు రిజిస్టర్లను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహార నాణ్యతపై ఆరా తీశారు. పిల్లలకు పూర్వ పాఠశాల విద్యను నేర్పించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.



## జగనన్న కాలనీ తనిఖీ చేసిన ఎంపీటీసీ పెద్దప్పయ్య

**అమడగూరు, మనం న్యూస్,ఫిబ్రవరి 13:**

అమడగూరు టౌన్ లో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీని సోమవారం నాడు అమడగూరు స్థానిక ఎంపిటిసి పెద్దప్పయ్య తనకి చేపట్టారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలు చాలా వేగవంతం జరుగుతున్నాయని ఇందులో భాగంగా నాయకులు అధికారులు వెంటనే స్పందించి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆయన అధికారులును కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గడ్డం నర్సింహులు, పుట్లవాండ్లపల్లి శ్రీరాములు, అమడగూరు బాలాజీ, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మెడలో, బంగారు గొలుసు, లాక్కెళ్ళిన దుండగులు

**నల్లచెరువు, పిబ్రవరి 13, మనం న్యూస్ :**



నల్లచెరువు మండలం కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు గోవిందమ్మ తెల్లవారుజామున రెండు గంటల సమయంలో తను బాత్రూం వెళ్తుండగా వెనుక వైపు నుంచి వచ్చి తన నోటిని గట్టిగా అదిమి తనను కొట్టి తన మెడలోని మంగళసూత్రాన్ని,బంగారు చైన్, లాక్కుని వెళ్లారని చెప్పింది. బంగారు చైను మూడు తులాలు ఉంటుంది అని దాని ఖరీదు 1.5 లక్షలు ఉంటుందని గోవిందమ్మా తెలిపారు.సోమవారం ఉదయం 10 గంటలకు నల్లచెరువు మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ వరలక్ష్మి సంఘటన జరిగిన చోటును సందర్శించి కేసు నమోదు చేశారు.



## విద్యార్థి అదృశ్యం... మిస్సింగ్ కేసు నమోదు...

**గోరంట్ల ఫిబ్రవరి 13 మనం న్యూస్ :** గోరంట్ల మండలం లోని కాగానిపల్లి గ్రామానికి చెందిన శంకరప్ప కుమారుడు అయిన బెస్త సోమ శేఖర్ వయస్సు( 20 ) విద్యార్థి ప్రస్తుతం చదువుతూ ఉండి సోమవారం సాయంత్రము సుమారు 5 గంటల సమయం లో ఇంట్లో ఎవరికి చేప్పుకోకుండా వెళ్ళిపోయాడు.అప్పటి నుంచి వారి బంధువుల ఇంట్లో మరియు అక్కడక్కడ వెతికారు.అయిన అతని ఆచూకీ ఎక్కడ దొరకలేదు.కావున అతని తండ్రి పిర్యాదు మేరకు గోరంట్ల పోలీసు స్టేషన్ సి ఆర్ నంబర్..50/2023 U/h మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు



## రైలు పట్టాలు దాటబోయి రైలు క్రిందపడ్డ చేనేత కార్మికుడు.

**ధర్మవరం. ఫిబ్రవరి 13 మనం న్యూస్ :**

పట్టణ శివార్లలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన చేనేత కార్మికుడు పామాల నారాయణ స్వామి(47) సోమవారం తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం కాలనీ సమీపంలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ఓ రైలు అతడిని ఢీకొంది. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ ఎర్రి స్వామి, కానిస్టేబుల్ కృష్ణలు సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఐదేళ్ల కుమారుడు వున్నారు.

# విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలి.

## జిల్లా కలెక్టర్ పి. బసంత్ కుమార్






**పుట్టపర్తి, ఫిబ్రవరి 13, మనం న్యూస్ :**

విద్యార్థులు శాస్త్ర, సాంకేతికతను పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పి. బసంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామ సమీపంలోని మంగళకర పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన సదస్సు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ పి. బసంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవుని మనుగడ, అభివృద్ధి రాబోవు తరాలకు అనుగుణంగా వుండాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు సమాజానికి ఉపయోగపడలా ఉండాలన్నారు. సాంకేతికతను అభివృద్ధి చేసుకునే క్రమంలో పాఠశాల స్థాయి మండల , స్థాయి పోటీలను నిర్వహించాలన్నారు.వివిధ అంశాల ఆధారంగా ప్రతి మండలం నుండి 5 మందిని ఎంపిక చేసి నేడు జిల్లా స్థాయి పోటీలను మంగళకర పాఠశాలలో నిర్వహించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ పోటీలలో జిల్లాలోని 32 మండలాల నుంచి 160 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో 139 ప్రాజెక్టులో ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైజ్ఞానిక ప్రదర్శన ల కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆలోచనలకు పునాదిగా ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆయా పాఠశాల ల కు చెందిన గైడ్ టీచర్ల సూచనలతో ప్రస్తుత వైజ్ఞానిక ప్రదర్శనలో పుస్తక రూపంలో ఉన్న ప్రాజెక్టు లే కాకుండా స్వతహాగా సొంత ఆలోచన విధానంతో తయారు చేసే విధంగా ఆసక్తి కలిగి ఉండాలన్నారు.

మన దేశ శాస్త్రవేత్తలు శాస్త్ర, సాంకేతిక రంగంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందు వరసలో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య , ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాల తీర్చు దిద్దుతున్నట్లు తెలిపారు. గ్రామం నుంచి ప్రపంచ స్థాయి విద్యను అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రేరేపించి ఆటపాటల్లో కూడా వారిని ప్రోత్సహించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాల పంపిణీ మొదలుకొని ట్యాబులు , ఇంగ్లీషు బోధనా విధానం అమలు లాంటి అంశాలలో జాతీయ స్థాయిలో రాణిస్తున్నట్లు అయన తెలిపారు.ముఖ్యంగా పర్యావరణ కాలుష్యం ఏర్పడుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను నిర్మూలించాలని అయన పిలుపునిచ్చారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచు కోవాలన్నారు. ఆ దిశగా పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలని అయన సూచించారు. భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతున్నదని వాటికి అనుగుణంగా విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టు ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఆకట్టుకున్నాయన్నారు., సేంద్రియ ఉత్పత్తుల ద్వారా పండించిన ధాన్యాలు , తృణధాన్యాల వాడకం, ఆరోగ్యం, గ్లోబల్ వార్మింగ్ తదితర వాటిని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ప్రజలు మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను పారద్రోలి శాస్త్ర సాంకేతికతను పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థులలో విజ్ఞానం, మేధస్సు అభివృద్ధి చెందుతుందన్నారు.నూతన జిల్లాలో తొలిసారి ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పదిమంది విద్యార్థులు ఎంపిక కాబడినట్లు అయన తెలిపారు.వాతావరణం పర్యావరణ హిత పదార్థాలు అనే అంశంపై చిలుమత్తూర్ జడ్పీహెచ్ఎస్ ఏడవ తరగతి విద్యార్థి సంపత్ కుమార్ మొదటి విజేతగా ఎంపికయ్యారు.అగళి ఏపీ ఎంఎస్ 9వ తరగతి విద్యార్థి యశ్వంత్ ద్వితీయ విజేతగా ఎంపికయ్యారు. అలాగే ఆరోగ్యం – పరిశుభ్రత అంశంపై ధర్మవరం మున్సిపల్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి ఉమేరా ప్రథమ విజేతగా ఎంపికయ్యారు.ద్వితీయ శ్రేణిలో సికెపల్లి మండలం నాగసముద్రం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థి లక్ష్మీ నరసింహ నిలిచారు. సాఫ్ట్వేర్ అండ్ యాప్స్ అంశంపై ధర్మవరం బిఎస్సార్ మున్సిపల్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి నారాయణ మొదటి విజేతగా ను,పరిగి మండలం దానాపురం జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థి మంజుల ద్వితీయ విజేతగా ఎంపికయ్యారు. గణితంలో తనకల్లు గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ తొమ్మిదవ తరగతి విద్యార్థిని తులసి మొదటి విన్నర్ గా ఎంపిక కాగా, చిలమత్తూరు జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థి ధనుంజయ ద్వితీయ విజేతగా ఎంపికయ్యారు. చివరిగా పర్యావరణం – వాతావరణ మార్పు అంశంపై రామగిరి జడ్పీహెచ్ఎస్ ఎనిమిదో తరగతి విద్యార్థి వెంకటేష్ మొదటి విజేతగా ఎంపిక కాగా, ద్వితీయ విజేతగా కొత్తచెరువు జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థి జాహ్నవిలు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు.

కార్యక్రమంలో పెనుగొండ ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి, జ్యూరీ మెంబర్ లు జి ఎల్ ఎన్ ప్రసాద్ ,సూర్య నాగిరెడ్డి ,డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ ,మంగళకర చైర్మన్ సురేష్, సైన్స్ ఆఫీసర్ ఆనంద్ భాస్కర్ రెడ్డి, ఎంఈఓలు వెంకటరమణ నాయక్ ,గోపాల్ నాయక్ , విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు రూ.10లక్షల పరిహారం ఇవ్వాలి

## - ఎపి రైతు సంఘం, సిపిఐ



**ముదిగుబ్బ ఫిబ్రవరి 13, మనం న్యూస్ :**

మండలంలోని కొడవండ్లపల్లికి చెందిన రైతు రామిరెడ్డి ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం విదితమే. దీంతో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, జె.వి రమణ, ముదిగుబ్బ సిపిఐ నాయకులు, మృతుడు రామిరెడ్డి నివాసానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కు రామిరెడ్డి చనిపోవడంతో బాధిత కుటుంబం బజారున పడిందన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ముఖ్యంగా బ్యాంకులో గల అప్పులను ప్రభుత్వం బెషరతుగా మాఫీ చేసి, రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ద్వారా మరణించినందుకు విద్యుత్ శాఖ నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సోమవారం తహసిల్దార్ నాగేంద్ర, ట్రాన్స్ కో అధికారులకు వినతిపత్రం అందించారు. వినతి అందించిన వారిలో ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవిరమణ, శ్రీరాములు రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఐ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మ పుట్టినరోజు వేడుక..




**అనంతపురం ఫిబ్రవరి 13 మనం న్యూస్**

తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ స్వగృహంలో సోమవారం తన కుమారుడు ధర్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకకు కురుబ సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ రమణ, ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం నాయకులు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తన కుమారుడు ధర్మ జన్మదినం రోజున సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండడం విశేషం.

# యానిమేటర్ల శిక్షణా కార్యక్రమానికి హాజరైన ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య

**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 13:**

అమృత మండల సమాఖ్య అమడగూరు మండలం నందు జరుగుతున్న యానిమేటర్ల శిక్షణా కార్యక్రమానికి హాజరయిన ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.యన్.నరసయ్య. శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు,యానిమేటర్ విధులు,బాధ్యతలు,15 సంఘాలలోపు ఉన్న గ్రామ సంఘాలు ఎవరు చూస్తున్నారు అన్న అంశంపై సమీక్ష చేయడం జరిగింది.కనీసం 4 సంఘాలు ఒక బుక్ కీపర్ రాసే విధంగా చూసుకుని యానిమేటర్లు పర్యవేక్షణ చేసే విధంగా ఉండాలని తెలియచేయడం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమానికి డి.పి.యం.యు నుండి డి.పి.యం(ఎల్.హెచ్)పి.రామ మోహన్,ఏ.పి.యం గోపాల్, ఎల్.సి మునెప్ప,మాస్టర్ ట్రైనర్, సి.సి లు, అనిమేటర్లు మరియు అకౌంటెంట్ తదితరులు హాజరు కావడం జరిగింది.

